బూచి

తొలికోడి కూసింది. మందమారుతాలకి ఆ పూరిగుడిసెమీద ఆకులు అప్పుడప్పుడు 'టపటప' మని కొట్టుకుంటున్నాయి. చంద్రకాంతి ప్రశాంతవాతావరణానికి దోహదమిస్తోంది. గుడిసెలో వెలుగు లేదు. కాని కప్పుఆకుల సందుల్లోంచి గుడిసెలో వెన్నెలవెలుగులు పడుతున్నాయి. నులకమంచంమీద పడుకున్న 'జగ్గులు' దుప్పటిముసుగులో ఓ దగ్గు దగ్గి లేచికూర్చున్నాడు చలిగానే వుంది రాత్రి వాళ్ళు పెట్టుకున్న కుమ్ముకుంపటిలో నిప్పు ఎంతేమోనని కలికాడు. నిప్పెక్కడా లేదు. అగ్గిపెట్టెకోసం వెదికాడు గూట్లోదొరికితే, పుల్ల వేసి చుట్ట కాల్చుకుని 'అమ్మయ్య' అన్నాడు. పక్కలో ఒత్తిగిలి పడుకున్న కొడుకు 'బూచి' ఈ అంటూ తిరిగి దీర్ఘ నిశ్వాసం విడిచాడు. 'ఎర్రి ఎదవ, చలి లేదూ, గిలి లేదూ-ఆపడంగానే తొంగుంటాడు' అంటూ జగ్గులు తను కప్పుకున్నది, వాడికి కూడా కప్పాడు. రెండోసారి 'కొక్కురోకో' అని పుంజుకూత వినపడేటప్పటికి జగ్గులు గుండెలు 'దడదడ' లాడాయి తను చేయవలసిన పని గుర్తికొచ్చింది. తెల్లారే ఎనిమిది గంటలలోగా ఊరంతా వూడవాలి. పంచాయితీ బోర్డు ప్రసిడెంటు ఇంటివద్ద ఎనిమిది గంటకు జగ్గులూ పెళ్లాం కనిపించకపోతే—ఇంకేముంది? శివాలు తొక్కయ్యడూ ప్రెసిడెంటు ఘోషణం? హుంకరించెయ్యడూ? అతను ఎనిమిదింటికి లేచినా అడిగే దెవ్వరూ? ఏదేనా వస్తే, అతడే సంఘ శ్రేయోభిలాషి; లోకోపకారి ఇంక ఇట్టి మన్నలకి అంతూ పొంతూ వుండదుకదా మరి!

జగ్గులు త్రుళ్ళిపడి లేచాడు. సంతజనం తినిపోసిన తుక్కుపోగులు, బజారు జనం పోసివెళ్ళిన చెత్తకుప్పలూ ఇంకా ఉమ్ములూ మొదలైనవి అతని మెదడులో సినిమాఫిలింలా కదలిపోయాయి అన్నీ ఎత్తాలి కాబోసు!

"ఓసేయి లెగులెగు. ఇంకా తొంగోడమే" అన్నాడు జగ్గులు గురక పెట్టి నిద్రపోయేదాన్ని తట్టి.

"లెగవేంటే ఓలప్పుడే రొండోకోడి కూసేసింది వొంతపని సెయ్యాలో తెలుసా" అని మళ్ళీ అన్నాడు, సుఖ నిద్రలో మునిగిన భార్యమీద చెయితకొట్టి.

"ఒప్పుడే కోడికూసిందా బద్దకమేనా తీరలోదు" అంది అస్పష్టంగా 'బాగి' ప్రక్కకు వత్తిగిలుతూ.

"ఒదిగో పక్కకు తిరిగి గురకలేత్తున్నావ్-లెగవేసి, ఎన్నిసార్లు సెప్పాల" అన్నాడు ఇంకోసారి

"అబ్బ-బ్బ-బ్బ. కోసిపెడుతున్నావ్, కూంతసేపేనా తొంగోకుండా సలికొరుకుతింటూంటే" అంది బాగి లేచి కూర్చొని, తలకొప్పు ముడివేసుకుంటూ.

"సంతమార్కెట్టు తుడవొక్కరలే-పెసెంటుగోరి పనిసెయ్యొక్కరలే మరెల్లాగే తొంగుంటే?" అన్నాడు జగ్గులు.

"ఆ సంతపేట ఓను తుళ్ళేను బాబూ-పేణాలుపోతాయి, నిన్నొక్కపూటే గెంజి తాగేను రాసిడేసితుక్కోత్తారు" అంది బాగి పిసుగ్గా. 'బాగి' దొక అమాయిక హృదయం. తనకు జ్ఞాన మొచ్చింది మొదలు కష్టాలతో చెలగాట మాడటమే అది వాళ్ళకు నెప్పి అనిపించదు జగ్గులును పెళ్లాడినతర్వాత ఓ కొడుకు పుట్టాడు 'బూచి' అంటే వాళ్ళిద్దరికి ప్రాణం, ఒక్కొక్కప్పుడు 'బాగి' మనస్సుకు తట్టుతోంటుంది "ఎందుకు ఈ పని చెయ్యాలి? ఎందుకూ తెల్లారకట్ల లేచి చలిగావున్నా పని కెళ్ళడం?' 'కూడు' అనే మాట జ్ఞాపకం రాగానే ఒక్కసారి చీపురుపుచ్చుకొని రోడ్డుమీదకి పరిగెత్తుతుంది.

మళ్ళీ ఈవేళకూడా మనస్సుకి కష్టమనిపించిందేమో! అడ్డదిడ్డంగా మాట్లాడ్డం మొదలుపెట్టింది. చాలీచాలని పయిటచెంగులాకొక్కని ముడిచిపెట్టుకు కూర్చుని బాధగా మొదలుపెట్టింది

"ఓరికిపట్టని బాద మనకట్టింది. తెల్లారికట్టె లెగిసి ఊరంతా ఊడవాల. ఒవ్వరికి పట్టిందీ బాద! రెక్కలు ముక్కలయ్యేటట్టు సేసినా ఏ సామికేనా జాలా? 'కేర కేర'ని ఏడిసినా కూంత కూడేనా ఎయ్యరూ! రాసిడేసితుక్కులు రెక్కమీద లాగాలి."

"ఏంసేత్తామే. మనం ఆ పని సెయ్యాల. లేకపోతే గెంజికేదీ?" అన్నాడు జగ్గులు.

"నువ్వొప్పుడూ అల్లానే సెప్పుతావు-పపంచమంతా బారెడు పొద్దెక్కాక లెగిస్తే మనం కోడికూతకే లెగాల."

" . . . . . "

"ఒవడు సేత్తాడు బాబూ యీ పని"

"పజల ఆరోగ్గంకోసం పనిసెయ్యాలట మనం. మొన్న మనూళ్ళో జరిగిన మీటింగులో సెప్పలే"

"ఒప్పుడూ "

"హే!-మనోళ్ళందరు సమ్మెసేయలే. ఒప్పుడూ"

"బాబో? ఎవరి ఆరోగ్గం ఎలావున్నా మన ఆరోగ్గం ఎవరేనాసూసారూ-మొన్నా, నాలుగుమాత్రలు బుచ్చియ్యగా రిచ్చోరు కాని-దరమతండ్రి ఒవ్వరేనా ఇచ్చారూ"

"ఇంతకీ పనిసెయ్యడం, మన 'ఇథి'-ఏం సేత్తాం ఈఏల నీకు మల్లీ ఎత్తుకొచ్చిందేంటి?"

"ఇథి ఆరోగ్గం - మన ఆరోగ్గంమాట ఓళ్ళేనా సూత్తున్నారా? ఇంత ఊరు సుబ్రంసేత్తాం కదా?"

"ఒవ్వడికట్టిందేంటే - ఎదవమాటలు-ముదురుమాటలు కాకపోతే నీయి? ఏ-హే - నీతో ఊసులు సెబుతూకూకుంటే పొద్దోతాది. లెగు"

"మనం ఓళ్ళకోసం సెయ్యాల ఈపని? ఒవ్వడేనా ఈ సలిలో లేపి సుబ్రాని కెడతాడూ; మనకొచ్చింది కానీ?"

"బాబో! తెల్లారిపోతంది లెగే. తొరగా నడు." అని లేచి తలపాగాచుట్టుకొని మూలనున్న చీపురుతీసికొని దగ్గుకుంటూ బయటికి పోయాడు జగ్గులు.

బాగమ్మ చుట్టముక్కంటెంచుకొని రోడ్డుఊడ్చే చీపురూ తట్టా తీసికొని వెళ్ళిపోబోయింది. ఇంతలోకే 'బూచి'గాడి ఏడుపు వినిపించింది "లమ్మోం ..." అని మొదలెట్టాడు

"ఓరి సెనిపీనిగా - నువ్వు కూడా లెగిశాపూ - నా పేణాలు తియ్యడానికి - పాంనెవులూ ఏనుక్కళ్ళూనూరా నీవి" అని గడిసె గుమ్మందాటింది ఆ ఏళ్ళకుట్టాడు బూచి లేచి అమ్మ వెంటపడ్డాడు. "వత్తన్నావట్రా - నె లేకపోతే ఒక్కచ్చనం ఉండలేదు" అంటూ తన బొగ్గులో సగంకాల్చిన చుట్టపీకను తనుకాల్చే చుట్టనంటించి 'బూచి' కిచ్చింది వాడు గుప్పుగుప్పుమని వొదుల్తూ, మధ్యదారిలో కనుపించే సిగరెట్టు గుల్లలు ఏరి అమ్మతట్టలో వేస్తూ, అమ్మ దూరంపోతే చిన్న కర్రపుల్ల తిప్పుకుంటూ పరిగెత్తి అమ్మను కలుసుకుంటూ పోతున్నాడు

మార్కెట్టు తుడుస్తోంది బాగి అమ్మ

పెట్టిన తుక్కుపోసుల్లో ఎందుకో వెతుక్కుంటూ, వాటిని తట్టలోకి ఎత్తుతున్నాడు బూచి

"అమ్మో - అంటిపంజే" అని ఒక్కసారి అరిచాడు బాగి అక్కడికి వచ్చి మళ్ళీ తనోసారి ఆపోగు కెలికి, కుర్రాడి చేతులో పంగుచూసి వెళ్ళి తనపనిలో నిమగ్నమయిపోయింది.

* * *

"ఓరే! బూచీ పెసెంట్లుగోరింటికి పోదాం" అని కొడుకును పిలిచింది బాగి వాడు గెంతుకుంటూ చేతిలో అరటిపండుతో అమ్మదగ్గరకు పోయాడు.

అప్పటికే సూర్యుని కెంజాయలు సన్నసన్నగా బజారుగోడలమీద పడుతున్నాయి బాగి వడివడిగా నడిచిపోతోంది బజారువీధులంట. 'ఒకటీ, పెసరట్టూ' అనే కాఫీహోటళ్ళలోని సర్వర్లకేకలు - 'కోడేరు కోడేరు - తణుకు తణుకూ' అనే కారుబోకర్ల బోకరింపులు - 'వంకాయ లేయ్ - బీరకాయలూ' అనే కూరలమ్మ కపువాళ్ళ కేకలు. రోడ్డంతా 'ఢంయ్' మనిపిస్తున్నాయి.

వడివడిగా సాగిపోతున్నారు. తల్లీ - కొడుకూ - లమ్మ అదేంటే అంతమంది లోపలికోతున్నారు"అన్నాడు బూచి.

"అది కాఫీ ఒటేలు కాదంట్రా"అంది.

"మనం ఎల్లొచ్చా ?"

"ఎల్లకోడదు"

"ఉహూ." అంటూ పరుగుతీశాడు బూచి.

"..... .. ..."

"బాబెప్పుడూ కాఫీ పోయించజే ?" అన్నాడు మళ్ళీ బూచి తల్లిదగ్గిరికొచ్చి.

"ఆడంతే లేరా . " అంది బాగి.

ప్రెసిడెంటు భూషణం ఇల్లొచ్చింది. ఇంట్లోకి పోయింది బాగమ్మ. "ఇంత ఆలస్యంగా వచ్చావేమే ? ఎల్లాగే ఇలా వస్తే .. అయ్యగారు కాఫీ తాగాకా రావడం?" అని ఇంటి యజమానురాలు కేకలువేస్తే, మామూలుగానే భరించి తన పనిలో నిమగ్నమయిపోయింది భూషణంగారు దొడ్లోకి వచ్చి "ఏమిటేవ్ బాగీ పొద్దక్కర చేసేస్తున్నావ్ . ఇంకిలావస్తే కుదరదు పోసుకుండామంటే వేడినీళ్ళు లేవు...చలి కొరుక్కుతింటోంది..." అని అధికారం చూపించాడు.

బాగమ్మ పెరట్లో పనిచేస్తోంది. బూచి వీధిలో ఆడుకుంటున్నాడు. ఇంతలోకే భూషణంగారబ్బాయి రాంబాబు ఏడేళ్ళ వాడు అప్పుడేలేచి ముఖం కడుక్కోడానికి వీధిలోకి వచ్చాడు. 'బూచి'ని చూడగానే "అప్పుడే వచ్చావురా" అంటూ 'రాంబాబు' ఇటూ అటూ ముఖం తొల్చి అరుసుదిగి బూచిదగ్గర కొచ్చాడు.

క్రింద ఇసకలో గొంతుక కూర్చున్నాడు రాంబాబు. ప్రక్కనే బూచి కూర్చొని కఱ్ఱపుల్లతో తడిమట్టి తీస్తున్నాడు. 'రాంబాబు' పరికిస్తూ కూర్చొన్నాడు.

"ఒరే! బూచీ నువ్వు కాఫీ తాగుతావురా ?" అడిగాడు ఒక్కసారి 'బాబు'.

"కాఫీ!. మా బాబోసారి సొప్పాడు. బాగుంటుందంట కదూ."

"నువ్వెప్పుడూ తాగలేదురా ?"

"లోదు. "

"నే నిస్తా తాగుతావూ ?" అన్నాడు బుర్రూపుతూ 'బాబు'.

ఒక్కసారి బూచి ముఖం వికసించింది. ఏదో అవ్యక్తానందంలో తలఎత్తిప్రక్కవంచి మట్టి గుప్పెళ్ళతో పోస్తుపన్నాడు.

"కాఫీ వేడిదే తాగుతార్రా" అన్నాడు బాబు.

అతిమూత్రవ్యాధి వారంరోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కరపోవుట, అతిమూత్రవ్యాధిఅంటారు (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు దీనికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు అతిణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి. తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును వీనస్ ధారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స, దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది మూడు రోజుల తరువాత మీకు బాగా తేలికయిస్తుంది దీనికి పత్యం లేదు ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రీసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 537, కలకత్తా (A. P. W)

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, పసాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితం. జి వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి.

కాశ్మీర్

అన్నిదగ్గులకు అమోఘమైనది

గిరిజా & కో; రాజమండ్రి

'బాబు' ఒక్కపరుగున లోపలికి వెళ్లి మరుక్షణంలో తిరిగివచ్చాడు. మహానందంతో.

"ఒరే! బూచీ మా నాన్నగారు కారు మీద నన్ను బజారు తీసికెడతారుట్రా... నువ్వుకూడ వత్తావురా?" అన్నాడు అమాయికంగా, గొప్పా బీదా కులం బలం వివక్షతలు తెలియని 'బాబు'.

"వత్తా! మాబాబు మా బండిమీద నన్నూ తీసికెల్తానన్నాడు" ఏదో తనకీ ఓ గొప్పతనం ఉందని ధృవపర్చడానికి బూచి.

"కారెక్కావురా - బూచీ - నువ్వు?"

"మా బాబు కారు తుడిసేవోడు-'బూ'-'బూ' - అంటది కదూ! ముందర మెరుత్తాది.." అన్నాడు గర్వంగా బూచి తనకీ కారుగురించి తెలుసన్నట్టు.

ఎవరో కేకేస్తే లోపలికి పోయాడు 'బాబు' ఒక్క క్షణంలో కాఫీ గ్లాసుతో వచ్చి "బూచీ! తాగెయ్యి మా నాన్నగారు చూస్తే కోప్పడతారు" అని కాఫీ గ్లాసు అందించాడు కాఫీ అనేది ద్రవమైనదనీ, అది తాగుతారనీ మంచి వాసనగా ఉంటుందనీ బూచికి తెలియదు.

"అబ్బో! ఏడిగావుందే. ఏడిగావుంటే ఎలా తాగటం" అన్నాడు బూచి.

"కాఫీ పడిదే తాగుతార్రా - మా అమ్మ మరిగే మరిగే కాఫీ తాగుతుంది. త్వరగా తాగెయ్యరా" అన్నాడు బాబు.

నోటిదగ్గరకు పోనిచ్చి రెండు గుక్కలు త్రాగేడు బూచీ మహానందంతో ఉప్పొంగిపోతోందా లేతహృదయం. "ఏమిట్రా ఇక్కడా?" అంటూ ప్రెసిడెంటు భూషణం అక్కడకు వచ్చాడు. బూచి కాఫీ త్రాగడం, బాబు ప్రక్కనుండడం చూశాడు భూషణం భేదం తెలియని వారి మన స్తత్వం అర్థంచేసుకోలేక పోయాడు. అహంకారం, అధికారం తలకెక్కాయి. హృదయవైశాల్యం అలవడలేదు ప్రెసిడెంటయినప్పటికీ! "పాకీవాడు తన కుఱ్ఱాడితో సమానంగా కాఫీ త్రాగుతాడా?" అనే భేదబుద్ధి అతనిలో 'హుక్కా' మత్తు నిచ్చింది. 'బూచి' ధనదారిద్ర్యాలనిమ్నోన్నతాలు తెలియని చిన్నపిల్లవాడు అని ఊహించే విశాలహృదయం లోపించిందాతనికి. ఏదో అధికారం, పదవి, గౌరవం అనే తన శిక్షలమందు 'బూచి' ఒక గడ్డిపోచకదూ! తన కొడుకు 'బాబు' నిజంగా 'బూచి' కంటే ఎన్నోరెట్లు ఎక్కువ. 'బూచిని పుట్టించినట్టు భగవంతుడు తన కొడుకుని నగ్నంగా పుట్టించలేదు' అని భావించివుంటాడు.

తీక్షణంగా చూచాడు బూచి కేసి భూషణం క్రోధంతో బుసలు కొడుతూన్నట్లుగా కనిపించింది భూషణం ముఖం బూచికి వణికిపోయాడు. కాఫీగ్లాసు పడిలేశాడు కంచుగ్లాసు బూచి కాళ్ళమీద పడింది కాలివేలు బ్రద్దలయింది. నెత్తురు చిమ్ముతోన్నా బూచికి పళ్లు తిమ్మిరెక్కినట్లు వుండటంచేత గుర్తించుకోలేదు. ఏడవాలని తెలియలేదు. కాఫీ చుక్కలు భూషణంమీదకు చిందాయి

"వెధవా. నామీద కాఫీ పోస్తావురా, స్నానం కూడా చేశాను" అని బూచి బుగ్గమీదకు చెయ్యి విసిరాడు ఒళ్లు తెలియని ఆవేశంతో.

పాపపుణ్యాలు కుటిలాకుటిలాలు తెలియని బూచి పేశలహృదయం కెవ్వుమంది. ఏడుపు ఇప్పుడొచ్చింది. ఏడ్చాడు.

దొడ్లో బాగి వింది కొడుకు ఏడుపు. పరుగున వచ్చింది ప్రెసిడెంటును చూసి స్తంభించిపోయింది. తన కుర్రాణ్ణే దొంగతనం చేశాడో, ఏ ఘోరాపరాధం ఆచరించాడో! వెధవని తన్నివేద్దాం అల్లాంటి పని చెయ్యకుండా అనుకుంది.

"చూశావా బాగీ నీ కొడుకు పొగరు. బాబుగారితో జతా? .. టేలేసి కాఫీ తెప్పించి తాగుతాడూ? కాఫీ ఏమిటి? రేపు మరొకటి తెప్పిస్తాడు. " అన్నాడు తను కొట్టినదానికి తగిన కారణం వుందని తెలియజేయడానికి.

బాగికి ఇందాకటి తిట్లతోటీ ఇప్పటి విషయంతోటీ ఏ మూలనో దాగున్న ఆత్మాభిమానం ఘట్టిగా మూల్గింది నిల్చోలేకపోయింది పట్టలేని కోపంతో, చేసేది లేక బూచిని పట్టుకుకొట్టింది. బూచి గగ్గోలుగా ఏడుపు ఇంతలోకే జగ్గులు బండితోలుకొస్తూ బూచి ఏడవడం విన్నాడు. బూచి ఏడిస్తే ఆ పితృహృదయం సహించదు. బూచి హృదయానికి కష్టం కలిగించే వాళ్ళని క్షమించదు జగ్గులు. తగువు కెడతాడు. బూచి అంటే జగ్గులికి ప్రాణం. "ఎవరే ఆణ్ణి కొట్టింది-" అని దూరంనించే కేకపెట్టాడు.

"ఏవుంది? ఈ గులాం ఎదవ కావుందిగా గింట్లో ఓరికీ తెలియకుండా చిట్టిబాబు గోరిసేత కాఫీ తెప్పించుకు తాగుతున్నాడు. కావుందికి కోపమొచ్చింది" అన్నది తను తప్పు చెయ్యనిదానిలా. తను కొట్టానని తెలిస్తే తవ్వి పాతరెయ్యడూ జగ్గులు!

జగ్గులు బూచిని కౌంవుందు కొట్టారని

ఊహించాడు. చేసేది లేదు; ఆత్మాభిమానం హుంకరించింది; కోపంతో వళ్ళు మండింది. కొడుకు బాధను చూడలేని ఆ తండ్రి పిచ్చి ఆవేశంతో "ఒప్పుడూ కెయ్యి పుకదా" అని రెండు వేశాడు బూచిని.

బిడ్డని ప్రేమించవచ్చు. కాని బీదవాడు క్రియకి ఏమీ చేయలేడు. పరిస్థితులు అతనికి సహకరించవు. ప్రేమతో బిడ్డ కోరింది సంపాదించలేడు. ధనం! ధనం! మదకుంజరంలా అడ్డువస్తుంది. బిడ్డ కావాలన్నదల్లా తెచ్చిపెట్టగలడా, ప్రేమున్నవాడికి సాగటానికి అవకాశమేది? ప్రేమ హృదయంలో లేకపోదు, కాని..

"బూచి ఏడుస్తున్నాడు. "నన్నే కనక కొడితేనా అన్నం మానేద్దును" అంటూ లోనికి పోయాడుబాబు.

బూచి గొంతుక పోయేటట్టు శక్తికి మించి ఏడ్చాడు అందరివల్లా ఆ బాల హృదయం దెబ్బతింది. చేసిన తప్పేమిటో అర్థంకాలేదు. కాఫీత్రాగటం తప్పేమో అనుకున్నాడు - చెప్పలేని భయం - దానికి ఏడుపు జోడు—

* * *

సాయంత్రానికి బూచివళ్ళు ఫెళ్ళుమంటోంది - జ్వరం బాగికి పిచ్చెక్కింది. జగ్గలికి మతిపోయింది కలవరిస్తున్నాడు బూచి"లమ్మో ఇంకెప్పుడే తాగనే - బాబుగోరిచ్చాలే" అంటున్నాడు మయమయాన్ని. జగ్గలు మందుకోసం పరిగెత్తాడు భూషణం ఇంటికెళ్ళాడు. "మీ సిన్ని గులాంఎదవకి జోరం కాచిందండి - కూంత మందు ఇప్పించమని సొప్పండి బాబూ" అన్నాడు ప్రెసిడెంటుతో జగ్గలు.

"బూచికి జరం వచ్చిందా - నాన్నా" అన్నాడు బాబు ఏదో అర్థంకానిబాధతో - తనకూ జ్వరమంటే ఏమిటో మహా తెలిసినట్టుగా.

"డాక్టర్నడిగి రెండు మాత్రలు తీసికెళ్ళు-అదే పోతుంది" అన్నాడు ప్రెసిడెంటు.

* * *

తెల్లారింది. జగ్గలు ప్రొద్దున్నే ప్రెసిడెంటింటిదగ్గర దించుకుపోయిన ముఖంతో, కళ్ళనిండా నీళ్ళతోటే నుంచున్నాడు. బాబు గమ్మున జగ్గల్ని చూసి పరుగెత్తుకొచ్చి"బూచి ఎలావున్నాడురా-జరం తగ్గిందిరా - వత్తా డా ఆడుకోడానికి" అని అడిగాడు.

"వత్తా-డు-బా-బూ.. " అన్నాడు కళ్ళనీళ్ళు మాసిన గెడ్డాన్ని తడిపివేస్తూండగా. అర్థం కాలేదు 'బాబు'కిది.

బాగి బూచిని, ఎత్తుకొని ఏడుస్తూ రోడ్డువెంబడి పెద్ద అంగలతో రావటం చూశారు; జగ్గలూ, బాబూను.

బాబు ఒక్కసారన్నాడు "వత్తున్నాడు - బూచి, ఆడుకుంటాం రోజూ మళ్లే..."అని. ఏం తెలుసు చాపుబ్రతుకుల మనుష్య బాబు హృదయానికి? బూచి వత్తున్నాడని బాబు గంతులేశాడు."

★

"లక్స్ టాయిలెట్ సబ్బు
నాచర్మమును అందముగా నుంచుచున్నది"
అని వి.ఆర్. శకుంతల చెప్పుచున్నది

మనోహరమైన సువాసనతోగూడిన ఈ తెల్లటి శుద్ధ సబ్బుతో మీ చర్మమును మనోహరముగా నుంచుకొనండి!

సినీమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

LTS. 332-X30 TL